క్లుప్తంగా

ఇంటింటికీ మొక్కల పంపిణీ



మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు

భువనగిరిటౌన్ : వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో మంగళవారం మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆబోతుల కిరణ్ కుమార్, తుమ్మల అనురాధ పాండు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టలో భారీ వర్షం



యాదాద్రికొండపై కురుస్తున్న వర్షం

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. గంట పాటు ఉరుములు, మెరుపులతో వర్షం కురవడంతో పట్టణంలోని పలు కాలనీల్లోని రోడ్లు వర్షపు నీటితో నిండిపోయాయి. యాదాద్రి కొండపైన వర్షం కారణంగా భక్తులు మాఢ వీధుల్లో కనిపించలేదు. ఆలయ ప్రాకార మండపాల్లో, మాఢ వీధిలోని షెడ్ల కింద తలదాచుకున్నారు.
ఆత్మకూరు(ఎం): మండలంలో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. సుమారు గంట సేపు వర్షం కురవడంతో పత్తి చేన్లలో పత్తి చెట్లు మీదే తడిసింది.

అడవిని కాపాడాలి

మోటకొండూర్: వికారాబాద్ జిల్లాలోని అనంతగిరి కొండల చుట్టూ ఉన్న దామగుండం అడవిని కాపాడాలని కోరుతూ పలు స్వచ్ఛంద సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దామగుండం అడవిలో 12లక్షల చెట్లను నరకడంతో భవిష్యత్‌లో ఆక్సిజన్ లభించక వాతావరణ కాలుష్యం పెరిగి వాతావరణ సమతుల్యత దెబ్బతింటుందన్నారు. కార్యక్రమంలో రచయిత చిన్నయ్య, ఆర్ఎంపీ డాక్టర్ రామస్వామి, యువ కాంగ్రెస్ నాయకులు సంగు శేఖర్‌రెడ్డి, ప్రవీణ్, భాస్కర్, మొగులయ్య, ప్రవీణ్, నితిన్, ఉదయ్, మహేష్, ప్రదీప్, మనోజ్, మహేందర్ పాల్గొన్నారు.

గౌరవ వేతనం ఇవ్వాలి

బొమ్మలరామారం : రేషన్ డీలర్లకు రూ.5వేల గౌరవ వేతనం ఇవ్వాలని రేషన్ డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సుర్వి వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన రేషన్ డీలర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు దీరావత్ దశరథ, అరుణ, ఆంజనేయులు, సుర్వి గోవింద్ గౌడ్, బేతాల శ్రీనివాస్, ప్రకాష్, మురళి, స్వయం ప్రభ, ప్రకాష్ గౌడ్, శివకుమార్ పాల్గొన్నారు.
మోత్కూరు : రేషన్ డీలర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు గార్లపాటి లక్ష్మయ్య అన్నారు. మంగళవారం పటాన్ చెరువులో జరిగిన బహిరంగా సభకు స్థానిక రేషన్ డీలర్లతో తరలి వెళ్లారు. కార్యక్రమంలో గాదెగాని సునీత, రాజ్యలక్ష్మి, అబ్బయ్య, లక్ష్మయ్య, ప్రసాద్, వెంకన్న, నర్సయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

వలిగొండ : ఈ నెల 30న హైదరాబాద్ లో ఐఎఫ్టీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్దన్ ఆవిష్కరించారు. మండలంలోని లోతుకుంటలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో విజయకుమారి, బాలమణి, వైష్ణవి , పార్వతమ్మ, మాదవి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

యాదగిరిగుట్ట: ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీ తామహేందర్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ తోటకూరి బీరయ్య అన్నారు. యాదగిరిగుట్టలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో గడ్డం చంద్రం , వీరేశం, వాసం రమేష్, స్వామి, కానుగు రాజు, ర్యాకల రాజు, శ్రీధర్, నర్సింహ, ఆకుల శేఖర్, కంసాని స్వామి, వాసు పాల్గొన్నారు.

విద్యార్థినిపై వీధికుక్క దాడి

భువనగిరి క్రైం : వీధికుక్క దాడి చేయడంతో ఓ విద్యార్థిని గాయపడింది. ఈ ఘటన పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల వసతిగృహంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి ప్రభుత్వ బాలికల కళాశాల వసతిగృహంలోకి వచ్చిన ఓ కుక్క విద్యార్థిని మహేశ్వరం కీర్తనను గాయపరిచింది. దాడిలో గాయపడిన విద్యార్థిని చికిత్స నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహించారు. వార్డెన్ ఏ మాత్రం ప ట్టించుకోవడం లేదని విద్యార్థినులు ఆరోపిస్తున్నారు.

రైతు వేదికలకు రక్షణ కరువు

- రాత్రివేళల్లో మందుబాబులకు అడ్డాలుగా మారుతున్న వేదికలు
- తలుపులు, కిటికీలు ధ్వంసం చేస్తున్న ఆకతాయిలు
- పట్టించుకోని అధికారులు

చౌటుప్పల్ రూరల్: సాగులో అధునాతన పద్ధతులు, యాంత్రీకరణ, చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించేందుకు గత ప్రభుత్వం క్లస్టర్ల వారీగా ఏర్పాటు చేసిన రైతు వేదిక భవనాలు రాత్రివేళల్లో మందుబాబులకు అడ్డాలుగా మారుతున్నాయి. ఆకతాయిల చేష్టలకు రైతు వేదికల ఫర్నిచర్ ధ్వంసమవుతున్నాయి. చౌటుప్పల్ మండలంలోని 26 గ్రామ పంచాయతీలను 9 క్లస్టర్లుగా విభజించి 9 రైతు వేదికలు నిర్మించారు. అయితే రైతు వేదికల చుట్టూ ప్రహరీలు లేకపోవడం.. ఈ భవనాలు గ్రామానికి శివారులో ఉండడంతో రాత్రి సమయంలో రైతు వేదికల దగ్గర ఆకతాయిలు, అర్ధరాత్రి వరకు మద్యం తాగుతూ..సిగరేట్లు కాలుస్తూ.. అరుపులు, కేకలు పెడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. ఇటీవల మండలంలోని అంకిరెడ్డిగూడెం క్లస్టర్‌లో నిర్మించిన రైతు వేదిక మెయిన్ డోర్‌ను



పంతంగి గ్రామంలోని రైతు వేదిక

మందుబాబులు ధ్వంసం చేశారు. పంతంగి రైతు వేదిక ఆవరణంతా తాగిపడేసిన మద్యం సీసాలతో నిండిపోయింది.

గ్రామాలకు దూరంగా..

చాలా చోట్ల రైతు వేదిక భవనాలను గ్రామాలకు దూరంగా నిర్మించారు. రైతు వేదికలు ఊరికి దూరంగా ఉండడం, రాత్రివేళల్లో రైతు వేదికల వైపు అధికారులు కన్నెత్తి చూడని కారణంగా రైతు వేదిక క్లస్టర్లు మందుబాబులకు, అసాంఘిక కార్యక్రమాలకు వేదికలుగా మారుతున్నాయని రైతులు, పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రైతు వేదికల భద్రతకు యంత్రాంగం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని.. నిత్యం అధికారుల పర్యవేక్షణ ఉండాలని పలువురు కోరుతున్నారు.



రైతు వేదిక ఆవరణలో తాగి పడేసిన మద్యం సీసాలు

పోలీసులకు ఫిర్యాదు చేశాం



రైతు వేదికల వద్ద రాత్రివేళల్లో గుర్తు తెలియని వ్యక్తులు మద్యం తాగుతున్నారని పలు గ్రామాల రైతుల తెలిపారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశాం. క్లస్టర్ వారీగా ఉన్న వ్యవసాయాధికారులు రైతు వేదికలను పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటాం.

– ముత్యాల నాగరాజు , ఏఓ, చౌటుప్పల్

సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును విరమించుకోవాలి

రామన్నపేట : సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును విరమించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. మంగళవారం రామన్నపేట, కొమ్మాయిగూడెం పరిసరాల్లో అందాని సంస్థ అంబుజా సిమెంట్ పరిశ్రమ కోసం కొనుగోలు చేసిన భూములను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైపోర్ట్ ఏర్పాటు పేరుతో రైతులను నమ్మించి 300 ఎకరాల భూములను కొనుగోలు చేసి సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ నోటిఫికేషన్‌ను జారీచేసి ప్రజలను మోసగిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేక అశోక్‌రెడ్డి, జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, బడుగు రమేష్, వనం ఉపేందర్, కూరెళ్ల నర్సింహాచారి, ఆనంద్, గాదె నరేందర్, బల్గూరి అంజయ్య, సోములు, కాటమయ్య, శానగొండ వెంకటేశ్వర్లు, లెనిన్, ఆముద ఆంజనేయులు, ఎర్ర రవీందర్ పాల్గొన్నారు.



సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

విద్యార్థులకు వైద్య పరీక్షలు

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామంలోని గురుకుల పాఠశాలలో మంగళవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి సుమలత, ఆయూష్ డాక్టర్ క్రాంతి కుమార్, వైద్య సిబ్బంది ప్రవీణ్, శంకర్,జయశ్రీ, పార్వతమ్మ, అనురాధ, గీత, తిరుమల, సుజాత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య రాకుండా చూడాలి

రామన్నపేట : గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం మంచినీటి సహాయకులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తాగునీటి పైప్‌లైన్ లీకేజీలకు వెంటనే మరమ్మతులు చేయాలన్నారు. వాటర్ ట్యాంకులను శుభ్రంగా ఉంచి క్లోరినేషన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రావూఫ్‌అలీ, ఏఈలు ఆషిర్‌రాఘవ, రమేష్, ఏపీఓ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



అడ్డగూడూరు : పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ జోత్స్న

అడ్డగూడూరు : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని సీడీపీఓ జోత్స్న అన్నారు. మంగళవారం మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. న్యూట్రీషన్ ఫుడ్, ఆకుకూరలు , పండ్లు , కూరగాయలు తి నడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మధురమ్మ పాల్గొన్నారు.
యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని సైదాపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన చేశారు. గఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు సుగుణ, భాగ్య, విద్యార్థులు పాల్గొన్నారు.
గుండాల : మండలంలోని మరిపడిగ, నూనెగూడెం అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎండీ.యాకుబ్‌పాషా మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు పోషకహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ షమీమ్‌భేగం, శ్రీలత, రేణుక, కళమ్మ, స్వరూప, భాగ్యమ్మ, కళమ్మ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

భూదాన్‌పోచంపల్లి: మున్సిపాలిటీ పరిధిలోని రేవణపల్లి, జలాల్‌పురం, మోహరనగర్ అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం ఐసీడీఎస్ సీపీడీఓ శైలజ తనఖీ చేశారు. సరుకులను కేంద్రంలో నిల్వ ఉంచుకోకుండా పంపిణీ చేయాలని సూచించారు. పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఆమె వెంట పలువురు అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది ఉన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి



భూదాన్‌పోచంపల్లి : సభ్యత్వాన్ని అందజేస్తున్న బీజేపీ నాయకులు

భూదాన్‌పోచంపల్లి: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. మంగళవారం మండలలోని దంతూరు గ్రామంలో చేపట్టిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రధాని మోదీ అనేక పథకాలను తీసుకొచ్చారన్నారు. కార్యకర్తలంతా కలిసికట్టుగా పని చేసి పార్టీని బలోపతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధనంజయ్య, శివకుమార్, రాజుయాదవ్, వెంకటేష్, శ్రీనివాస్, చొక్కారెడ్డి, బస్వయ్య తదితరులు పాల్గొన్నారు.
ఆత్మకూరు(ఎం): మండలంలోని కప్రాయపల్లిలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం సేవా మహా యజ్ఞం జిల్లా కన్వీనర్ తుమ్మల మురళీధర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు బీజేపీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, దయ్యాల కుమారస్వామి, నాగం సత్తిరెడ్డి, బండ సోమయ్య, గాదెగాని కృష్ణమూర్తి, వినోద, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

భువనగిరి రూరల్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా అన్నారు. మండలంలోని గంగసానిపల్లి గ్రామంలో ఆ పార్టీ అధ్యక్షుడు చీరిక సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బబ్బూరి సురేష్ గౌడ్, బబ్బూరి శంకర్ గౌడ్, బీమగాని శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ‘స్వచ్ఛతా హీ సేవ’



చౌటుప్పల్ : ఎస్‌హెచ్ఎస్ ఆకారంలో నిల్చుని ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని పలు వార్డుల్లో మంగళవారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. పలు కాలనీలలోని వీధుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రం చేశారు. అనంతరం కాలనీవాసులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. మల్లికార్జున హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఎస్‌హెచ్ఎస్ (స్వచ్ఛతా హీ సేవ) ఆకారంలో మానవహారం నిర్మించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సందగళ్ల విజయసతీష్, వార్డు ఆఫీసర్లు ధనమ్మ, సునీత, మున్సిపాలిటీ పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.
రామన్నపేట : మండలంలోని సిరిపురం అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటి పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం ప్రాధాన్యతను గురించి తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు వసంత, జ్యోతి, సునీత, నవనీత తదితరులు పాల్గొన్నారు.

జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం

భువనగిరిటౌన్ : జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక పట్టణ కేంద్రంలోని రాంనగర్‌లో పార్టీ మహాసభను బూస కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ దేశంలో ప్రతిపక్ష పార్టీలన్నీ జమిలి ఎన్నికల విధానాన్ని వ్యతిరేకిస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తక్షణమే తమ నిర్ణయాన్ని మార్చుకుని మెజార్టీ ప్రజల రాజకీయ పార్టీల నిర్ణయాన్ని గౌరవించాలని కోరారు. మ హా సభలో శాఖ నూతన కార్యదర్శిగా బందల ఎలయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గంధమల్ల మాతయ్య, వనం రాజు, జంగ య్య, సంజీవ, దయానంద్, శంకర్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

రామన్నపేట: మండల కేంద్రంలో పీఆర్‌టీయూ(టీఎస్) మండల కమిటీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కె.లింగాచారి, ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ రహీంలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బి.ఉపేందర్‌జీ, జి.విజయ్‌కుమార్, రాజన్‌బాబు, జాలిగామ రామ్మోహన్‌రావు, డి.వెంకటయ్య, కోమటిరెడ్డి నర్సింహ రెడ్డి, ముదిరెడ్డి నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మోత్కూరు : పట్టణానికి చెందిన పురోహితుడు పారునంది వెంకటరమణ ఇటీవల మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిశో ర్‌కుమార్ మంగళవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనారోగ్యానికి గురైన పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మొరిగాల శ్రీనును పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు జంగ శ్రీను, పొన్నబోయిన రమేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు టి.మేఘారెడ్డి, కె.యాకూబ్‌రెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహా రెడ్డి, చౌగోని సత్యం గౌడ్, మల్లేష్, క్రాంతికుమార్‌రెడ్డి, నరేష్, పరమేష్, వెంకన్న, పురుగుల మల్లయ్య, సామ పద్మారెడ్డి, గనగాని శ్రీశైలం, గణేష్, తిరుమలేష్, రమేష్ పాల్గొన్నారు.
అడ్డగూడూరు : మండలంలోని లక్ష్మీదేవి కాల్వకు చెందిన పర్రెపాటి వెంకటేష్ , కొండంపేట గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఆలకుంట్ల ఉప్పలయ్య భార్య మల్లమ్మ ఇటీవల మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ మంగళవారం మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మహేంద్రనాథ్, ఏలేందర్, జనార్దన్‌రెడ్డి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

భువనగిరి : పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలో శ్రమదానం చేసి పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సుధా, రామకృష్ణ, పాండురంగం, వైస్ ప్రిన్సిపల్ రమేష్, అధ్యాపకులు స్నేహలత, కిష్టయ్య, సిద్ధిరాములు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.
బీబీనగర్: మండల పరిధిలోని లక్ష్మీదేవిగూడెంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక శిక్షణ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల నుంచి రహీంఖాన్ గూడెం వరకు ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛభారత్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నిరూప, వైస్ ప్రిన్సిపల్ రూప, శ్రీలత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



బీబీనగర్ : ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

విద్యార్థి దశ నుంచే సేవా దృక్పథం అలవర్చుకోవాలి

మోత్కూరు : విద్యార్థి దశ నుంచే సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.ప్రభా జస్టిస్ అన్నారు. మంగళవారం కళాశాలలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశలోనే శ్రమను అలవర్చుకుని సేవా భావంతో ముందుకు సాగితే మానసిక వికాసానికి దోహదపడుతుందన్నారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల కొన్ని సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డీనేటర్ కె.నర్సింహ రెడ్డి, బద్దం పురుషోత్తంరెడ్డి, లెక్చరర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.
సంస్థాన్ నారాయణపురం: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాతేశ్వరి, ఎన్ఎస్ఎస్ అధికారులు మాధవి, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

భువనగిరి : పట్టణంలోని గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన 2002–03బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో విఫలం

రామన్నపేట : ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆచరణకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అన్నివర్గాల ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే కేసీఆర్ కిట్టును అటకెక్కించారన్నారు. పేద మహిళలకు నెలకు రూ. 2500, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీలో నిధులు లేక పంచాయతీ కార్యదర్శులు తమ చేతి నుంచి ఖర్చు చేయాల్సిన పరిస్థితి నె లకొందన్నారు. ప్రజల దృష్టిని మరల్చేందుకు హైడ్రాను తెరమీదికి తీసుకు వచ్చారని విమర్శించారు. ఆయనవెంట పార్టీ నాయకులు పోచబోయిన మల్లేశం, బందెల రాములు, సాల్వేరు అశోక్, బొక్క మాధవరెడ్డి, బద్దుల ఉమారమేష్, మిర్యాల మల్లేశం, జాడ సంతోష్, పున్న వెంకటేశం , ఆవుల నరేందర్, బాలగోని శివ, జాల అమరేందర్‌రెడ్డి, బొడ్డుపల్లి రాజు పలుఉవరు నాయకులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి



రాస్తారోకో చేస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని భీమనపల్లిలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని మాజీ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని నేతాజీ చౌరస్తా వద్ద భీమనపల్లి అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు మీసల గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహాన్ని ధ్వంసం చేసి నాలుగు రోజులవుతున్న ఎలాంటి చర్య తీసుకోకపోవడం దారుణమన్నారు. వెంటనే విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోకుంటే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, భుపాల్‌రెడ్డి, వెంకటేష్, సుధాకర్‌రెడ్డి, బస్వయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మండల కమిటీ ఎన్నిక



సురేంద్రమోహన్

భువనగిరి రూరల్ : పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో మంగళవారం పీఆర్‌టీయూ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఎం.సురేంద్ర మోహన్, ప్రధాన కార్యదర్శిగా ఇస్తారి, అసోసియేట్‌గా రమేష్, మహిళా ఉపాధ్యక్షురాలిగా వై.శోభ, ఉపాధ్యక్షుడిగా డి.రాంచంద్రం, మహిళా కార్యదర్శిగా సి.స్రవంతి, కె.కనకయ్యను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జాలిగామ రాంమోహన్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకటయ్య, పైళ్ల కరుణాకర్ రెడ్డి, ఉపేందర్ రావు, మంద సోమరాజు, మోట సత్యనారాయణ, కోమటిరెడ్డి నర్సింహ, జలెందర్‌రెడ్డి, వీరారెడ్డి, నర్సిరెడ్డి, శశికుమార్ పాల్గొన్నారు.

మహ్మద్ ప్రవక్త బోధనలు అనుసరణీయం

భువనగిరిటౌన్ : మహ్మద్ ప్రవక్త బోధనలు అనుసరణీయమని ముస్లిం మహిళా ప్రతినిధుల బృందం సభ్యులు అన్నారు. మహ్మద్ ప్రవక్త జయంతిని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లోని మహ్మద్ ప్రవక్త జీవన విధానంపై ముస్లిం మహిళలకు నిర్వహించిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. మహ్మద్ ప్రవక్త బోధనలు తెలియజేయడానికే ఈ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇస్లాం మతం శాంతిని నేర్పుతుందన్నారు. ఇస్లాంలో మహిళలకు ఉన్నతమైన హక్కులు కల్పించిదన్నారు. ఇస్లాం మత బోధనలు తెలుసుకుని తమ హక్కులు కాపాడుకోవాలన్నారు.
అనంతరం ఆసారే ముబారక్ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వాలి బాబా, సుజావుద్దీన్, ఫహీం, గౌస్, ఖాదర్, సైపుల్ల, టౌఫీక్, రహీం, అమీరుద్దిన్, మస్తాన్ యాకోబి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఇంటిపై దాడి చేయడం తగదు

యాదగిరిగుట్ట: నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం తగదని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు దాడులు చేస్తున్నారన్నారు. అధికార పార్టీలో ఉన్న నాయకులు అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్షాలను టార్గెట్ చేసుకుని భౌతిక దాడులు చేయడం సరైంది కాదన్నారు.


నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

రామన్నపేట : నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడతాయని రామన్నపేట సీఐ ఎస్. వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కక్కిరేణి ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎస్ఐ పి.మల్లయ్య, ప్రధానోపాధ్యాయుడు ఎన్.హనుమంతరావు, దాతలు ఏఎపీసీ చైర్మన్ ప్రభావతి, మాజీ సర్పంచ్ పిట్ట క్రిష్టారెడ్డి, పిట్ట రాంరెడ్డి, కన్నెబోయిన జగన్, వేముల సైదులు, మడూరి సోమేశ్వర్‌రావు, శ్రీను, ఉపాధ్యాయులు ప్రద్యుమ్నాచారి, రాజన్‌బాబు, భద్రయ్య,రమేష్, శేఖర్‌రెడ్డి, శ్రీనివాసరావు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

వలిగొండ : మండలకేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో టేకులసోమారం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి విద్యార్థులను మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకదుర్గ అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు ఎక్కలదేవి మల్లేశం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న ఉద్యమకారులు

వలిగొండ : ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి కిష్టాఫర్ అన్నారు. మంగళవారం ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఎంపీడీఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యకారులను ప్రభుత్వం గుర్తించాలన్నారు.కార్యక్రమంలో జోగు అంజయ్య, గంధమల్ల మల్లమ్మ, శీలం స్వామి, గంధమల్ల బాలయ్య, కదిరేనీ స్వామి, పబ్బు లక్ష్మ య్య, కీర్తి కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సంక్షేమ అధికారికి సన్మానం

భువనగిరిటౌన్ : జిల్లా సంక్షేమ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన నర్సింహా రావు ను మంగళవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ధరణికోట నర్సింహ, బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకుడు కొడారి వెంకటేష్, సింగారం రమేష్, మచ్చ ఉపేందర్, లాలయ్య పాల్గొన్నారు.